1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 255 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 19 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు


VOLUME : 02 ISSUE : 255 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 19 July 2025 PAGES : 8 PRICE : 3/-


# పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించను

## తెదేపా నేతలకు అధినేత చంద్రబాబు హెచ్చరిక

### ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

### కూన రవికుమార్, నసీర్ అహ్మద్‌లపైనా అసంతృప్తి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)**

గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలతో పార్టీకి నష్టం కలిగించేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపైనా (జూనియర్ ఎన్టీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేసినట్లుగా బయటికొచ్చిన ఆడియో) చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌ల వ్యవహారంపై వచ్చిన వార్తలపైనా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం పార్టీ ముఖ్య నేతలతో జూమ్ సమావేశం నిర్వహించిన చంద్రబాబు.. ఈ మూడు ఘటనలపైనా నివేదిక ఇవ్వాలని రాష్ట్ర అధిష్ఠానాన్ని -మిగతా 2లో

# కేంద్ర మంత్రులతో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

## విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమైన లోకేశ్



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 18)**

హస్తిన పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం-2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీతో లోకేశ్ సమావేశమై కానూరు-మచిలీపట్నం రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు-మచిలీపట్నం మధ్య ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని లోకేశ్ కోరారు. అనంతరం నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఢిల్లీలో మంత్రి లోకేశ్... ఏపీ రోడ్ల అభివృద్ధిపై గడ్కరీకి కీలక ప్రతిపాదనలు

## ఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీతో మంత్రి లోకేష్ భేటీ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)**

విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పలు ప్రతిపాదనలు విజయవాడ, విశాఖల్లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ల నిర్మాణంపై చర్చ కుప్పం-హోసూరు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుమతులు కోరిన మంత్రిరాష్ట్రవ్యాప్తంగా పలు కీలక రహదారుల విస్తరణకు వినతి భూసేకరణ వేగవంతం చేస్తామని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం హామీవిజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు-మచిలీపట్నం నడుమ 6లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర ఉపరితల -మిగతా 2లో

# వైకాపా చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తున్నాం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)**

లేనిపోని అనుమానాలు, ఆందోళనలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైకాపాది క్షమించరాని నేరమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అవాస్తవాలు, అర్ధసత్యాలతో ప్రశాంత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాళ్లెవరైనా తీవ్ర నేరగాళ్లతో సమానమేనని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్నదాతలకు వైకాపా అన్యాయం చేసిందని మండిపడ్డారు. -మిగతా 2లో

# దమ్ముంటే అమరావతిలో పర్యటించాలి

## జగన్ కు దేవినేని ఉమా సవాల్

### అమరావతి వచ్చి అభివృద్ధి చూడాలంటూ జగన్‌కు ఉమ సవాల్

### కుంభకోణాల వారి కోసం జైలు యాత్రలు మానాలని హితవు

### అమరావతి మునగలేదని నిరూపిస్తామన్న దేవినేని




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)**

వైసీపీ అధినేత జగన్ కు టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సవాల్ విసిరారు. దమ్ముంటే అమరావతిలో పర్యటించాలని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా చూడాలని అన్నారు. సోమవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన -మిగతా 2లో

# స్త్రీ శక్తిని రాష్టమంతా అమలు చేస్తున్నందుకు జగన్‌కు కడుపు మంట




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై వైకాపా విమర్శలు చేయడం అర్ధరహితమని మంత్రి సంధ్యారాణి అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసహనంతోనే వైకాపా నేతలు మాట్లాడుతున్నట్లు ప్రజలంతా గమనించారన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిపై కోర్టుకు వెల్లిన జగన్ తీరును రాష్ట్ర ప్రజలంతా చూశారని విమర్శించారు.

"తల్లి, చెల్లిపై కోర్టుకెల్లిన వ్యక్తి కూడా మనపై మాట్లాడతారా? సీఎంగా పని చేసిన వ్యక్తి.. జాతీయ జెండా కూడా ఎగురవేయలేని స్థితిలో ఉన్నారా? భరతమాత అంటే జగన్‌కు గౌరవం లేదు. జిల్లాకే పరిమితం చేద్దామనుకున్న 'స్త్రీ శక్తి'ని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నందుకు జగన్‌కు కడుపు మంటగా ఉంది. స్త్రీశక్తి, తల్లికి వందనం పథకాల ద్వారా మహిళలంతా పండుగ చేసుకుంటుంటే జగన్ మాత్రం కడుపు మంటతో రగిలిపోతున్నారు. బాలికల నుంచి వృద్ధుల వరకూ ఏ మహిళకు 'స్త్రీ శక్తి' అందడంలేదో జగన్ సమాధానం చెప్పాలి. ప్రజల మీద అక్కసు ఇలానే కొనసాగితే ఉన్న 11కూడా ఈసారి మిగలవు. మాజీ మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది. మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న చంద్రబాబును విమర్శించే హక్కు ఎవరికీ లేదు" అని సంధ్యారాణి అన్నారు.


# స్త్రీ శక్తిని రాష్టమంతా అమలు చేస్తున్నందుకు జగన్‌కు కడుపు మంట

పెట్టుకొని మాట్లాడితే మంచిది. మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న చంద్రబాబును విమర్శించే హక్కు ఎవరికీ లేదు" అని సంధ్యారాణి అన్నారు.


### ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని విజ్ఞప్తి

### ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో ఉన్న రాధాకృష్ణన్

### బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేపథ్యంలో

### జగన్ నిర్ణయంపై ఉత్కంఠ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 18)**

జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాలని ఆయన జగన్‌ను కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై జగన్ పరోక్ష విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ ఫోన్ కాల్‌కు -మిగతా 2లో

# ఓట్ల చోరీ వ్యవహారం.. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాల అభిశంసన..?




**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 18)**

ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి . దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు.

ఇదిలాఉంటే.. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు.

ఆ ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసింది. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. -మిగతా 2లో

# రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

### భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక

### భారత్ చర్య ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్టేనని ఆరోపణ

### రష్యా, చైనాలతో భారత్ సన్నిహితంగా ఉంటోందన్న వైట్‌హౌస్ సలహాదారు

### వ్యూహాత్మక భాగస్వామిగా ఉండాలంటే అందుకు తగ్గట్టు నడుచుకోవాలని సూచన



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 18)**

అమెరికా, ఐరోపా దేశాలూ రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని కౌంటర్

రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌పై అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య హోదాపై ప్రభావం పడుతుందని వైట్‌హౌస్ వాణిజ్య -మిగతా 2లో

# బ్రహ్మయ్యను అరెస్టు చేయాలి

## ఎనిమిదేళ్ల బాలిక పై అత్యాచారం చేసినా.... కేసు నమోదై పది రోజులు అయినా అరెస్టు చేయకపోవడం విచారకరం సుజన్ మాదిగ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

దొండపాడు గ్రామానికి చెందిన 40 సంవత్సరాల దొండపాటి బ్రహ్మయ్య, అదే గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి, పది రోజులు అయినప్పటికీ, ముద్దాయిని అరెస్టు చేయకపోవడం అత్యంత బాధాకర విషయం అని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ అన్నారు. ఒకపక్క సాక్షాత్తు జిల్లా కలెక్టర్ బాల్య వివాహాలపై, బాలికలపై జరుగుతున్న హత్యాచారాలు, మానభంగాల విషయంపై, స్పష్టముగా బాధితుల పక్షాన నిలబడాలని చెప్తుంటే, చిన్న మైనర్ బాలికపై అత్యాచారం చేసి పది రోజులు అవుతున్నప్పటికీ,అతనిపై చర్యలు తీసుకోకపోవడం, సభ్య సమాజం తలదించుకునేలా ఉందని సుజన్ మాదిగ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌ని బాధిత బాలిక కుటుంబ సభ్యులతో కలిసి, వినతిపత్రం ఇచ్చి మాట్లాడటం జరిగిందన్నారు. వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్ దర్శి డిఎస్పితో, మాట్లాడి కేసు విషయాలు తెలుసుకొని, వెంటనే ముద్దాయిని అరెస్టు చేయాలని, ధైర్యాన్ని ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికైనా పోలీసులు బాధితుల పక్షాన నిలబడాలని, వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తల్లిదండ్రులతో పాటు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు మాదిగ, మాదిగ సంక్షేమ పోరాట సమితి బాపట్ల జిల్లా అధ్యక్షులు జయరాజు మాదిగ, మాదిగ సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు శేషారావు మాదిగ, ఐజాక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మార్వోకి వినతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 18)

మాచర్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయింపు కొరకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.అందులో భాగంగా ఈరోజు మాచర్ల మండల తహాశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ తరపున గ్రీవెన్స్ లో అర్జీని అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ప్రెస్ క్లబ్ భవన ఆవశ్యకత, పడుతున్న ఇబ్బందులు గురించి తహాశీల్దార్ కు వివరించారు.ఈ విషయంపై తహాశీల్దార్ కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజెయు సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి,జిల్లా సహాయ కార్యదర్శి మాగులూరి రాంబాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాధాకృష్ణమూర్తి, నంద్యాల చెన్నారెడ్డి,కోవూరి శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించను

ఆదేశించారు. ఎమ్మెల్యేలు కేంద్రంగా తలెత్తిన పలు వివాదాలు, ఘటనలపైనా చర్చించారు. నేతలు వ్యక్తిగతంగా చేసే తప్పుల వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని మండిపడ్డారు. 'చిన్న విమర్శకు అవకాశం ఇచ్చేలా కూడా వ్యవహరించకూడదు. ఒకవేళ ఆయా ఘటనల్లో తమ తప్పు లేకున్నా.. తప్పుడు ప్రచారం జరుగుతున్నా వెంటనే బయటకు వచ్చి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి' అని స్పష్టం చేశారు.

స్త్రీశక్తిపై వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై గందరగోళం సృష్టించేందుకు వైకాపా అనుబంధ మీడియా ప్రయత్నిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని నేతలకు నిర్దేశించారు. సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రజల స్పందన, పార్టీ పిలుపు మేరకు 'అన్నదాతా సుఖీభవ' పథకంపై చేపట్టిన కార్యక్రమాలపైనా చంద్రబాబు సమీక్షించారు. పథకాల అమల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు విధిగా భాగస్వాములు అయ్యేలా చూడాలని పార్టీ యంత్రాంగాన్ని ఆదేశించారు. పథకాల ద్వారా ప్రజలతో మమేకం అయితే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై అన్ని ప్రాంతాల్లోనూ మహిళల నుంచి అద్భుత స్పందన లభిస్తోందని నేతలు ఆయనకు వివరించారు.

# ఢిల్లీలో మంత్రి లోకేశ్... ఏపీ రోడ్ల అభివృద్ధిపై గడ్కరీకి కీలక ప్రతిపాదనలు

రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. లోకేశ్ నేడు ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడతూ... ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు%--%మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్%--%అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్%--%65 కీలక పాత్ర పోషిస్తుందని, ఇప్పటికే మంజూరైన హైదరాబాద్%--%గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు."ఎన్ హెచ్-16 వెంట విశాఖపట్నంలో 20 కి.మీ.లు, విజయవాడలో 14.7 కి.మీ.ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్ లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఏఐ, రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగింది. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ, డెవలప్ మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు %--% ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్ హెచ్ 544డి, కాకినాడ పోర్టు%--%ఎన్ హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాలి" అని గడ్కరీని కోరారు. బెంగుళూరు-చెన్నై (ఎన్ఇ-7) రహదారికి డైరక్టర్ కనెక్టవిటీ కోసం కుప్పం-హోసూరు - బెంగుళూరు నడుమ 56 కి.మీ.ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేశ్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్రం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తిచేశారు.

# వైకాపా చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తున్నాం

"మొసలి కన్నీరు కారుస్తూ, కాఫర్ డ్యామ్‌కు గండి పడింది, బెజవాడ మునిగిపోతోంది, తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతాయి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాజకీయ ముసుగులో వైకాపా చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు. కూటమి ప్రభుత్వానికి జనాల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారు. కాఫర్ డ్యామ్ పైనున్న రోడ్డుకి మట్టి జారితే, కాఫర్ డ్యామ్ పడిపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్యదూరం.2019-24 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వైకాపా చేసిన పాపాలను వరుసగా మేం ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. అమరావతిపై అక్కసుతోనే కరకట్ట విస్తరణ ప్రాజెక్టు ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం ఐదారు పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తున్నాం. తుంగభద్ర ప్రాజెక్టు 3 గేట్ల మార్పిడి పనులకు రూ.52 కోట్లు పరిపాలన అనుమతి ఇచ్చి టెండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము. భద్రతా చర్యల్లో భాగంగా 80 టీఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆయకట్టు భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదు. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం. ప్రకాశం బ్యారేజీ 67వ గేటు విరిగింది అనేది వాస్తవం కాదు. గేటుకి సంబంధించిన రోలర్‌లో చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేశాం." అని నిమ్మల వివరించారు.

# దమ్ముంటే అమరావతిలో పర్యటించాలి

మీడియా సమావేశంలో దేవినేని మాట్లాడారు.కుంభకోణాలు, అక్రమాలకు పాల్పడిన వారి కోసం జైలు యాత్రలు చేయడం మానుకుని, రాజధాని పర్యటనకు రావాలని జగన్‌ను ఉద్దేశించి దేవినేని వ్యాఖ్యానించారు. రాజధానిలోని సీడ్ యాక్సెస్ రోడ్డు, సచివాలయం, విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రాంతాలకు జగన్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాము వస్తామని చెప్పారు. అమరావతి ఎక్కడా మునిగిపోలేదని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే జగన్, అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారని దేవినేని ఉమ ఆరోపించారు. జగన్ మానసిక పరిస్థితి ఏంటో ప్రజలకు అర్థమవుతోందని, అమరావతి అభివృద్ధిని సహించలేకే వైసీపీ నేతలు ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# స్త్రీ శక్తిని రాష్ట్రమంతా అమలు చేస్తున్నందుకు జగన్‌కు కడుపు మంట

రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో, ఎన్డీఏ తమ అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసే ప్రయత్నాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం వివిధ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఈ క్రమంలోనే రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా జగన్‌తో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూటమిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులతో కలిసి ఉన్న బీజేపీకి జగన్ మద్దతు ఇస్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

సలహాదారు పీటర్ నవారో హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. తమను అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమెరికా సహా ఐరోపా దేశాలు కూడా రష్యాతో ఇప్పటికీ వాణిజ్యం చేస్తున్నాయని గుర్తు చేసింది.

'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనడం వల్ల, పరోక్షంగా ఉక్రెయిన్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నట్టే అవుతుందని ఆయన ఆరోపించారు. "భారత్ ఒకే సమయంలో రష్యా, చైనాలతో సన్నిహితంగా మెలుగుతోంది. అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగాలనుకుంటే, అందుకు తగినట్టుగా భారత్ ప్రవర్తించడం మొదలుపెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు.

నవారో చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి.

భారత్-అమెరికా మధ్య 25-29 తేదీల్లో జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దయిన తర్వాత పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమలులోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరనున్నాయి.


# ఓట్ల చోరీ వ్యవహారం.. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాల అభిశంసన..?

ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుపట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది.

ఓటరు జాబితా సవరణ ఓట్ల చోరీకి ఆయుధం: రాహుల్‌గాంధీ

బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

# సొసైటీ అధ్యక్షుడిగా కొండలరావు బాధ్యత స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 18)

పొన్నలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా ఇప్పగుంట చెందిన ఉన్నం కొండలరావు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయనతోపాటు డైరెక్టర్లుగా చెరువుకొమ్మపాలెం చెందిన భూమిరెడ్డి ఎరుకల రెడ్డి, పొన్నలూరుకు చెందిన లింగంగుంట బ్రహ్మయ్య బాధ్యతలు చేపట్టారు. కొండలరావు మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ మండల అధ్యక్షుడు మండల ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల టిడిపి నాయకులు గుమ్మల్ల వెంకటరావు, మన్నెం రమణయ్య, మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, రాఘవరెడ్డి, రమణారెడ్డి, కంటూ గోపి, ఉన్నం శ్రీనివాసరావు, పల్లపోతు వెంకట్రావు, వెంకటేశ్వర్లు, గుంటూరు సింగయ్య, పాతూరు కోటయ్య, అనుమోలు సుధాకర్, మధుబాబు, పల్లపోతు కోటేశ్వరరావు, మాల్యాద్రి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.





# నూతన బార్ ఏర్పాటుకు చలానా తీయాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 18)

పొదిలిలో నూతన బార్ ఏర్పాటుకు ఈనెల 18వ తేదీ నుండి 26 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎక్స్చేంజ్ సిఐ టి అరుణకుమారి సోమవారం తెలిపారు. దరఖాస్తుదారులు రూ.5 లక్షల10 వేల రూపాయలు చలానా తీయాల్సి ఉంటుందన్నారు. బార్ డ్రా తీసేందుకు కనీసం నాలుగు అప్లికేషన్లు రావాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 28న ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో డ్రా తీయడం జరుగుతుందన్నారు. డ్రాలో బార్ దక్కించుకున్న వారు మొదటి సంవత్సరం రూ.35 లక్షలు, రెండో సంవత్సరం రూ.38.50 లక్షలు, మూడో సంవత్సరం రూ.42.35 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు.ఈ నగదును ఆరు కిస్తీలుగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



# వీరయ్యచౌదరి హత్య కేసులో ప్రధాన నిందితునికి రిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

జిల్లాలో సంచలనం సృష్టించిన టీడీపీ సీనియర్ నాయకులు, నాగులుప్పలపాడు మండల మాజీ జడ్పీటిసి సభ్యులు ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న ముప్పా సురేష్ గురువారం పోలీసులు ఎదుట లొంగిపోయాడు. సోమవారం సాయంత్రం ముప్పా సురేష్‌ను ఒంగోలు రిమ్స్‌లో వైద్య పరీక్షలు



అభివృద్ధి పనుల పురోగతి పై కూడా అవగాహన లేదా?

సమావేశానికి పిలిచినపుడు కనీసం సమాచారం లేకుండా ఎలా వస్తారు?

ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు

మున్సిపాల్టీ కమిషనర్‌ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

# మీ మున్సిపాల్టీలో ఏం జరుగుతోంది....!

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

"మీ మండల, మున్సిపాలిటీల పరిధిలో ఏం జరుగుతోందో, అభివృద్ధి పనుల పురోగతి ఏ స్థాయిలో ఉందో కూడా మీకు అవగాహన లేదా ?.... మీటింగ్ కు పిలుస్తున్నప్పుడు కనీసం వాటికి సంబంధించిన సమాచారం కూడా లేకుండా ఎలా వస్తారు ?... ఈ నిర్లక్ష్యం సరికాదు. ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్, మెడికల్, పంచాయతీ, డ్వామా శాఖల ద్వారా చేపడుతున్న పనులు, సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవల పై సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా అంశాల పై కలెక్టర్ సమీక్షిస్తుండగా స్పష్టమైన సమాధానాలు చెప్పకుండా కొందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తెల్లముఖం పెట్టడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తగిన సమాచారంతో కూడా ఎందుకు రాలేదని కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. "బాధ్యతాయుతమైన స్థాయిలో ఉన్న మీరే ఇలా ఉంటే మీ కింది స్థాయిలో పనిచేసే సచివాలయ సిబ్బందిని ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారో దీనిని బట్టే తెలుస్తోంద"ని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి, ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో ఇప్పటికీ 286 ఈకేవైసీ పెండింగ్ ఉండటం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో పాటు హౌస్ హోల్డ్ ఈకేవైసీ సర్వేను కూడా ప్రత్యేక డ్రైవ్ మోడులో చేపట్టాలని ఆదేశించారు. చదువుకున్న యువతకు వర్క్ ఫ్రం హోం కింద ఉపాధి కల్పించేలా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'కౌశలం' సర్వేను కూడా పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్లు , ఎంపీడీవోలకు ఆమె దిశా నిర్దేశం చేశారు. ప్రతి సచివాలయానికి పాన్ కార్డు ఉండేలా దరఖాస్తు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాలని ఆమె ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ నిర్దేశించారు. ప్రతివారం కచ్చితంగా కనీసం మూడు సచివాలయాలను సందర్శించాలని వారిని ఆదేశించారు. హౌసింగ్ స్కీములో ఇళ్ల నిర్మాణంలో ప్రతి వారం స్పష్టమైన పురోగతి కనిపించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. జన్మన్ ఇళ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు పడుతున్నందున పారిశుధ్యం, తాగునీటి విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండరాదన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వలన వ్యాధులు ప్రబలితే సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులపై కేసులు పెట్టడంతో

# కలెక్టరేట్‌లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం

## భార్య, భర్తలను హేళనగా మాట్లాడారని మనస్థాపం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

అర్ధవీడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కర్నాటి వెంకట రంగారెడ్డి సోమవారం ఉదయం కలెక్టర్ గ్రీవెన్స్ కు వచ్చి ఎలుకల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. కనిగిరి మండలం బల్లిపల్లి నందు స్నేహ పౌల్ట్రీ కోళ్ల ఫారం నందు సూపర్వైజర్‌గా పని చేస్తుంటాడు. కర్నాటి వెంకట రంగారెడ్డి సుమారు 4 నెలల క్రితం పొదిలి మండలం తుమ్మగుంట గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ కులమునకు చెందిన ఎండ్లూరి రాణిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. అప్పటి నుండి కనిగిరి మండలం బల్లిపల్లి పౌల్ట్రీ కి చెందిన క్వార్టర్స్‌లోనే కాపురం ఉంటున్నారు. కానీ ఎస్సీ మాదిగ కులమునకు చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాడని, స్నేహ పౌల్ట్రీ ఓనర్ అయిన రఘునాథరెడ్డి, కర్నాటి వెంకట రంగారెడ్డి, అతని భార్యను

# మార్కాపురం ఏఎంసీ చైర్మన్‌గా మాలపాటి 25న ప్రమాణ స్వీకారం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 18)

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెదేపా గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు చంద్రబాబు నాయుడు పార్టీ నామినేటెడ్ పోస్టుల భర్తీ చేస్తున్నట్లు తెలిసిందే. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గెలుపు కోసం, గెలిచినట్టు నుంచి నిరంతరం ఆయనతోపాటు కష్టపడ్డనా ప్రతి ఒక్క నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తూన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులతో చర్చించి మాలపాటి వెంకట్ రెడ్డి పేరు మార్కెట్ యార్డ్స్ చైర్మన్‌గా నియమించారు. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావడంతో మాలపాటి వెంకటరెడ్డి ఏఎంసి చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. మాలపాటి వెంకట్రెడ్డి టిడిపి సీనియర్ నాయకులుగా 30 సంవత్సరాల నుంచి పార్టీలో పనిచేస్తున్నారు. అయితే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి వెలిగొండ జలాల సాధన కోసం అప్పటి ప్రతిపక్ష నేత అయిన కందుల నారాయణరెడ్డి చేపట్టిన పాదయాత్రలో మాలపాటి వెంకటరెడ్డి నియోజకవర్గంలో మొత్తంలో కందుల వెంట నడిచి అన్ని విధాలుగా ఆయనకు అండగా నిలిచారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. గత ఎన్నికల్లో పార్టీ కోసం విశేష కృషి చేశారు.కష్టపడి పనిచేసే నాయకుడికి పట్టం పట్టారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మాలపాటి వెంకటరెడ్డి ఏఎంసి చైర్మన్గా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇన్‌చార్జి మంత్రి ఆనం నారాయణ, రోడ్డు బోనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 18)

రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అన్ని మండల తహసిల్దార్లు , ఎంఏఓలు,ఏ డి ఏ లతో, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా సమస్యలపై ఆయన రైతులను ఆరా తీశారు. ఒక ఎకరానికి డిఏపి, యూరియా ఎంత మోతాదులో అవసరమవుతుందో తగు వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. షాపులలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డి ఏ పి,యూరియా సరఫరా పై ఆయన మార్క్ఫెడ్ అధికారులను, వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో డీఏపీ, యూరియా తగినంత అందుబాటులో ఉందని, డి ఏ పి, యూరియా కొరత ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో రైతులు ముందుగానే అధిక మొత్తంలో వాటిని కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డిఏపి, యూరియా నిల్వలపై ఆయన అధికారులను ఆరా తీశారు. జిల్లాలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో ఉందని, ఎవరు ఆదుర్తపడాల్సిన పనిలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏ షాపు వారైనా ఎరువులను అధిక ధరలతో అమ్మిన వారిపై ఫిర్యాదు చేయాలని ఆయన రైతులకు తెలిపారు. యూరియాను అన్ని సొసైటీలకు వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డి ఎం మార్క్ఫెడ్ కు సూచించారు. బుధవారం నుండి అన్ని రైతు సహాయ కేంద్రాలలో యూరియా పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. గ్రామాలలో విలేజ్ అసిస్టెంట్లు ఇంటింటికి వెళ్లి డిఏపి, యూరియా తగినంత ఉందని, వాటిని ముందస్తుగా నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని, డి ఏ పి వాడకం వలన భూములలో పాస్పేట్ ఎక్కువగా ఉందని, డి ఏ పి కి బదులుగా 20-20 వాడుకోవచ్చని రైతులకు తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. రైతు సహాయ కేంద్రాల నుండి ఎరువులు పంపిణీకి మ్యాపింగ్ పూర్తి చేసి వెంటనే పంపిణీ చేయాలన్నారు. పిఎసిఎస్ లకు ఈ క్రాప్ రైతుల వివరాలను అందజేయాలన్నారు. వరద ప్రాంతాల్లోని రైతులకు యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందని, వారికి ఎక్కువ యూరియాను సప్లై చేయాలని ఆయన అధికారులు సూచించారు. ఏ ప్రాంతంలోనైనా ఎరువుల ధరలను అధికంగా అమ్మిన, వాటితో పాటు వేరే ఎరువులు కొనాలని ఒత్తిడి చేసిన సంబంధిత షాపు యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో కూడా బర్లీ పొగాకు సాగును నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడమైనదని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రైతులు బర్లీ పొగాకును అధిక సంఖ్యలో సాగు చేయడం వలన ఆ పొగాకును కొనేవారు లేక చాలా ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. బర్లీ పొగాకుకు మార్కెట్లో డిమాండ్ లేదని ఆయన అన్నారు. కొన్ని కంపెనీల దళారులు రైతులను తెలుపు, నలుపు బర్లీ పొగాకు సాగుకు ప్రోత్సహిస్తున్నారని

## చలో కరేడు







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 18)**

ఇండోసోల్ సోలార్ కంపెనీకి తమ భూములు ఇచ్చేది లేదని, తమ భూముల రక్షణ కొరకు కరేడు రైతులు, ప్రజలు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ సమితి ఇచ్చిన చలో కరేడు ఉద్యమంలో సోమవారం రైతు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి. క్రిష్ణయ్య, కె. ప్రభాకర రెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రనాయకులు శివనాగరాణి, సామాజిక కార్యకర్త వసుంధర, హైకోర్టు న్యాయవాది శ్రీదేవి,సి ఐ టి యు నెల్లూరు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కార్యదర్శి పుల్లయ్య, సిపిఎమ్ కందుకూరు డివిజన్ కార్యదర్శి షేక్ గౌస్, రైతుకూలీ సంఘం నెల్లూరు జిల్లా నాయకులు సాగర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లారా చెడు నడతలు నడవద్దు

### పాటను ఆవిష్కరించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)**

విద్యార్థులు, యువత నేటి సమాజంలో ఎదుర్కొంటున్న మాదకద్రవ్యాలు, బెట్టింగులు, ఆత్మహత్యలు, ర్యాగింగ్ వంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై "విద్యార్థుల్లారా చెడు నడతలు నడవద్దు..."అనే పాటను స్వీయ రచన , స్వర కల్పన చేసిన డోలా. శ్యామలా దేవి, స్కూల్ అసిస్టెంట్ పిడి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు, యువత నేటి సమాజంలో ఎదుర్కొంటున్న మాదకద్రవ్యాల వాడకం, బెట్టింగ్, ర్యాగింగ్, ప్రేమలో మోసాలు, ఆత్మహత్యలు వంటి దుష్పరిణామాలపై సమగ్ర అవగాహన అవసరమని తెలిపారు. సమాజంలో యువత మంచి మార్గంలో నడవడానికి నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ఈ పాట ద్వారా విద్యార్థులలో మంచి మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు, ఇలాంటి కార్యక్రమాలు యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి సహాయపడతాయని పేర్కొన్నారు. ఇలాంటి భావోద్వేగపూరిత, సందేశాత్మక పాటను రూపొందించిన డోలా శ్యామలాదేవి గారికి, సహకారం అందించిన పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, మార్కాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జిఎల్ రమేష్, సయ్యద్ సమీవుల్లా, ఆర్ శ్రీను పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

ఆయన అన్నారు. కంపెనీలు రైతులను మభ్యపెట్టే చర్యలను అణచివేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాలలో, మండలాల్లో తహసీల్దారులు, ఎంఏవోలు, ఏ డి ఏ లు ప్రైవేట్ కంపెనీ వాళ్ల రైతులతో అగ్రిమెంట్లు, పొగాకు విత్తనాల పంపిణీ, నర్సరీలలో పొగాకు నార్ల పెంపకం, నాట్లు వేయడం మొదలగు చర్యల వివరాలను సేకరించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఏ గ్రామంలోనైనా, మండలంలోనైనా పొగాకు సాగు చేసినట్లు తెలిసిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పొగాకు సాగుపై గ్రామాలలో విఏవోలు బీటా టామ్ టామ్ ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా, పత్రికల ద్వారా మరియు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. జిల్లాలో రాబోవు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న మండల రెవెన్యూ అధికారులు ప్రజల సంరక్షణ కొరకు పోలీసు, రెవెన్యూ సిబ్బందితో వాచ్ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, వరద ముంపు ప్రాంత ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని అందుకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు ఎవరూ సెలవుపై వెళ్లే పరిస్థితి లేదన్నారు. విపత్తుల సమయంలో అధికారులు ఎంతో బాధ్యతతో వ్యవహరించాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు ఏమైనా ప్రమాదాలు, మరణాలు సంభవించినప్పుడు అధికారులు వెంటనే స్పందించి, పోలీసు వారిచే ఎఫ్ఐఆర్ నమోదు చేయించి, మృతదేహాలకు పోస్టుమార్టం తదితర కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి సంబంధికులకు అందజేయాలని ఆయన అధికారులకు పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్యాంసన్, డిఎం మార్క్ఫెడ్ కరుణశ్రీ,, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, రైతు సంఘ సభ్యులు, నీటి సంఘ సభ్యులు, పిఎసిఎస్ లు,వీక్షణ సమావేశం ద్వారా చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, మండలతహసిల్దార్లు, ఎం ఏ ఓ లు, ఏ డి ఏ లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం



హేళనగా మాట్లాడుతున్నాడని మనస్థాపం చెంది సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ నందు రఘునాథరెడ్డికి వ్యతిరేకంగా అర్జీ ఇవ్వడానికి భార్యాభర్తలు ఇద్దరు వచ్చారు. కర్నాటి వెంకట రంగారెడ్డి పెన్ను తెస్తానని కలెక్టర్ ఆఫీస్ నుంచి బయటికి వెళ్లి, ఎలుకల మందు పేస్టు తెచ్చుకొని, నీళ్ల బాటిల్ నందు కలుపుకొని గ్రీవెన్స్ హాల్‌లో తాగడం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు రిమ్స్‌కి తరలించి వైద్య సేవలు అందించారు.

# మీ మున్సిపాల్టీలో ఏం జరుగుతోంది....!



పాటు జిల్లా స్థాయి అధికారుల పైనా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ చెప్పారు. ఏఎన్ఎంలు రెగ్యులర్‌గా హాస్టళ్ళను తనిఖీ చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఏమైనా అనుమానాస్పద పరిస్థితిని గమనిస్తే మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచే చెత్త సేకరణ పై ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నందున పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. డ్వామా ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులను ముఖ్యమంత్రి సైతం ప్రశంసించారని ఆమె చెప్పారు. పెండింగులో ఉన్న ఇంకుడు గుంతల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, డ్వామా పి డి జోసఫ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి సిబ్బంది లేకపోవడం పై ఆగ్రహం

### చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 18)**

వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామంలో సచివాలయాన్ని సోమవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో సచివాలయంలో ఒక్కరు తప్ప, మిగిలిన సిబ్బంది ఎవరూ లేరు. దీంతో సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని సచివాలయ ఉద్యోగులను హెచ్చరించారు. సచివాలయంలో హాజరు పట్టిని మూమెంట్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఎవరెవరు ఎక్కడికి వెళ్లారు అన్నదానిపై ఆరా తీశారు. కొంతమంది పై అధికారులకు సమాచారం ఇవ్వకుండానే, బయటకు వెళ్లినట్టు గుర్తించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ కు ఫోన్ చేసి, సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. ప్రజలకు అందుబాటులో లేకుండా, సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.




## వీరయ్యచౌదరి హత్య కేసులో ప్రధాన నిందితునికి రిమాండ్

నిర్వహించి అనంతరం జడ్జి ముందు హాజరు పరచగా ముప్పా సురేష్‌కు రిమాండ్ విధించారు. దీంతో ముప్ప సురేష్‌ను జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.




## విజయవాడలో జరగనున్న సంచార, అర్ధసంచార విముక్తా జాతుల విముక్తి దినోత్సవానికి ఆహ్వానం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంచార, అర్ధసంచార విముక్తా జాతుల విముక్తి దినోత్సవం ఆగస్టు 30వ తేదీ (శనివారం) విజయవాడలో జరగనుంది. ఈ సందర్భంగా ఒంగోలు బిజెపి నాయకులు తానికొండ సురేష్ యాదవ్ (ఓబీసీ జిల్లా అధ్యక్షుడు), కాటా రామకృష్ణ (జిల్లా కార్యదర్శి), కటారి సుధాకర్ యాదవ్ (జిల్లా విశ్వకర్మ యోజన కార్యదర్శి), బెల్లంకొండ విజయలక్ష్మి (జిల్లా అధికార ప్రతినిధి) పొదిలికి వచ్చి, సంచార జాతుల సంఘం మూడు జిల్లాల స్టేట్ సెక్రటరీ (ప్రకాశం, గుంటూరు, కర్నూలు) చాతల ఈశ్వరమ్మని కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా సంచార జాతుల స్థితిగతులపై చర్చిస్తూ, మొట్టమొదటిసారిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ సంకల్ప కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అలాగే ఈ వర్గాల అభ్యున్నతికి బిజెపి కట్టుబడి ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పొదిలి బిజెపి నాయకులు జిల్లా కన్వీనర్ ఎస్.డి. ఖాదర్బాషా, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రటరీ సూరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎంపీపీ గాయం





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 18)**

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఎంపీపీ గాయం సావిత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో ఎంపీపీ సమావేశం నిర్వహించి రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్యం చేయాలన్నారు. అలాగే వైద్యాధికారులు ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండాలని కోరారు.

# విద్యా మంత్రి నారా లోకేష్ చే ఆపస్ వారి నా పాఠశాల నాకు గర్వకారణం పోస్టర్ విడుదల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

విజయవాడ నందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ప్రత్యేకంగా ఉండవల్లి లోని వారి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) పక్షాన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి సత్యనారాయణ, రాష్ట్ర కోశాధికారి యం సురేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీత కలిసి దాదాపు అరగంట పైగా విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రతి సమస్యను కూలంకషంగా మంత్రికి వివరించడం జరిగింది. అన్ని సమస్యల పైన మంత్రి సానుకూలంగా స్పందించి తాను వ్యక్తిగతంగా అన్ని సమస్యల పైన రిపోర్టు తెప్పించుకొని పరిష్కరిస్తానని తెలిపారు. ప్రతి సమస్య మీద ప్రత్యేకంగా వినతి పత్రం అందించడం జరిగింది. ప్రస్తావించిన సమస్యలు, మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ అమలు చేయాలని కోరగా తప్పకుండా ఫైల్ గురించి వివరాలు తెప్పించుకొని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని కేడర్ల ప్రమోషన్లు చేపట్టాలని కోరగా ప్రత్యేక కమిటీతో వివరాలు తెప్పించుకుని అమలు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. 12వ పిఆర్సి కమిటీ, ఐ ఆర్ ప్రకటన, డి ఏ ల ప్రకటన, ఆర్థిక బకాయిల విషయాన్ని ప్రస్తావించగా ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కొంత ఆలస్యం జరుగుతోందని, అయినప్పటికీ ఇప్పటికే ఏడు వేల కోట్లు కేటాయించామని, మిగిలిన విషయాలపై కూడా వెంటనే దృష్టి పెడతామని తెలిపారు. తెలుగు మీడియం సమాంతరంగా కొనసాగించాలని కోరగా అన్ని పాఠశాలల్లో కాకపోయినా అవసరమైన కొన్ని పాఠశాలల్లో అయినా కొనసాగించేందుకు ప్రయత్నిస్తామని, ఈ విద్యా సంవత్సరం కూడా 10వ తరగతి పరీక్షలు తెలుగు మీడియం లో రాయాలనుకునే విద్యార్థులకు అవకాశం ఇస్తామని తెలిపారు. హై స్కూల్ ప్లస్ లను కొనసాగిస్తామని, బలోపేతానికి కృషి చేస్తామని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా త్వరలో పిజిటిలను నియామకం చేపడతామని తెలిపారు. 302 జీవో పునరుద్ధరించి గతంలో ఉన్న విధంగా జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లు చేపట్టాలని కోరగా తప్పకుండా అవకాశం కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. అంతర్ జిల్లా బదిలీలు త్వరలోనే చేపడుతామని తెలిపారు. డీఈవో పూల్ లో ఉన్న పండితుల, పీఈటీల ప్రమోషన్ల విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామని, త్వరలో ప్రమోషన్లు చేపడతామని తెలిపారు. ఎంఈఓల బదిలీలు కూడా త్వరలోనే చేపడతామని, ఎంఈఓ 1 లుగా స్కూల్ అసిస్టెంట్లను శాలరీ అడ్జస్ట్మెంట్స్ కోసమే నియమించామని, ఎంఈఓ ల బదిలీల తర్వాత స్కూల్ అసిస్టెంట్లు ఉండబోరని తెలిపారు. మనబడి మన భవిష్యత్తు కు నిధులు కేటాయించాలని కోరగా మోడల్ ప్రైమరీ స్కూలుకు మొదటి ప్రాధాన్యతగా కేటాయిస్తామని తెలిపారు. ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని కోరగా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పాఠ్యపుస్తకాల సిలబస్ పై రివ్యూ చేయాలని కోరగా ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌కి తెలియజేస్తామని తెలిపారు. అలాగే ప్రస్తుతం టీచర్లలో ఉన్న ఇబ్బందులను అన్నింటిని ఆన్లైన్ వర్క్ ఎక్కువ కావడం, అసెస్మెంట్ బుక్ లెట్స్, ఓఎంఆర్ ల,ల స్కానింగ్, ఓహెచ్ ల ప్రకటన ఇంకా మరిన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకుపోగా, త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని కోరగా సెప్టెంబర్ 5 తర్వాత నిర్వహిస్తామని అన్ని విషయాలపై చర్చిస్తామని తెలిపారు.చివరగా అన్ని సమస్యల పైన వినతి పత్రాలు అందించడం జరిగింది. సెప్టెంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వారిచే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో నిర్వహించే "నా పాఠశాల నాకు గర్వకారణం" పోస్టర్లను మంత్రిచే ఆవిష్కరించడం జరిగింది.

# వినుకొండ మార్కెట్ యార్డు వేదికగా మెగా కిసాన్ మేళా



### సాగు సమస్యలకు పరిష్కారాలు చూపడమే లక్ష్యం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 18)

సాగు రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపడమే లక్ష్యంగా వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వేదికగా మంగళవారం మెగా కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. వసాయ రంగంలో నూతన పద్ధతులు, యాంత్రీకరణ ప్రాధాన్యం తెలియజెప్పేలా ఈ సరికొత్త వేడుకకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాగు, రైతుల సమస్యలకు సంబంధించిన వివిధ అంశాల్లో నిపుణులైన శాస్త్రవేత్తల్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చి పరిష్కారాలు చూపిస్తామన్నారు. సోమవారం ఈ మేరకు వీడియో విడుదల చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధునిక వ్యవసాయం, రైతుల ఆర్థిక ప్రగతి ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు, వారి తలసరి ఆదాయం పెంచడం, అప్పు తీర్చి ఆనందంగా ఉంచాలన్నదే తన ఆలోచనని తెలిపారు. మెగా కిసాన్ మేళాకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సీనియర్ శాస్త్రవేత్తలు హాజరవుతున్నారని, వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, పండ్ల తోటల పెంపకంలో మెళుకువలు, ఆధునిక యంత్రాలు, సాగుపద్ధతులు, కొత్త వంగడాలు, అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు తెలియజేస్తారన్నారు. సస్య రక్షణ, వ్యవసాయ అనుబంధ రంగాలైన డెయిరీ, ఫౌల్ట్రీ, మత్స్యకారుల, గొర్రెల పెంపకం, నేత, గీత కార్మికులకు ఆయా రంగాల్లో అధిక లాభాలు సాధించడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రకృతి వ్యవసాయం, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ, బిందుసేద్యం, ఉద్యాన తదితర శాఖలు, వివిధ రకాల ఆధునిక యంత్రాలు, రైతులకు అవసరమైన పరికరాలు, ఎరువులు, బ్యాంక్ సేవలు, డ్రోన్లకు సంబంధించి 150 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రోన్, ట్రాక్టర్ స్ప్రేయర్లతో మందుల పిచికారీపై అవగాహన కల్పించడమే కాక రైతుల సందేహాలు శాస్త్రవేత్తలు నివృత్తి చేస్తారని చెప్పారు. వేలాది మంది రైతు సోదరులు తరలివచ్చి మెగా కిసాన్ మేళాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు రైతులతో కలిసి ట్రాక్టర్లతో ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మెగా కిసాన్ మేళా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. రైతులకు విజ్ఞానం, అధిక దిగుబడులు సాధించి ఎక్కువ లాభాలు పొందడానికి ఈ మెగా కిసాన్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

# విద్యార్థుల భవిష్యత్తు దిశలో కిట్స్ ఓరియంటేషన్ క్రమశిక్షణ, కృషితో విజయం సాధించాలి

### చైర్మన్ అన్నా రాంబాబు పిలుపు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 18)

కృష్ణచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురంలో ఫస్ట్ ఇయర్ బి.టెక్ విద్యార్థుల ఇనాగురేషన్, ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం సెమినార్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అన్నా రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడి చదవడం ద్వారా విజయాలు సాధించాలని సూచించారు. కళాశాల నియమ,నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఇంజినీర్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల స్థాపన నుండి అభివృద్ధి దిశగా సాధించిన విజయాలను వివరించారు. కళాశాల యొక్క విజన్, మిషన్, ఉన్నత స్థాయి సదుపాయాలు, ప్లేస్‌మెంట్ సపోర్ట్, పరిశోధన వాతావరణం గురించి తల్లిదండ్రులు, విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు కళాశాల అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవ విలువలు, నైతికత, వ్యక్తిత్వ వికాసం పై దృష్టి పెట్టాలని సూచించారు. కేవలం విద్యలోనే కాకుండా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ప్రేరేపించారు. విభాగాధిపతులు మాట్లాడుతూ ఫస్ట్ ఇయర్ ఇన్‌ఛార్జ్, సైన్స్ ,హ్యూమానిటీస్ విభాగాధిపతి, ఇతర విభాగాధిపతులు విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యలో వచ్చే కొత్త అనుభవాలు, ప్రాథమిక క్రమశిక్షణ, పద్ధతి ప్రకారం చదవడం, టెక్నికల్ నాలెడ్జ్ తో పాటు వ్యక్తిత్వ వికాసం ప్రాముఖ్యత గురించి వివరించారు. అధ్యాపకులు మాట్లాడుతూ ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, విద్యలో ఉన్న అవకాశాలు, శిక్షణా విధానం, భవిష్యత్‌లో అందుబాటులో ఉండే కెరీర్ అవకాశాల గురించి వివరించారు. కార్యక్రమం చివరగా తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ఓరియంటేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. కళాశాల నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పిల్లల భవిష్యత్తు పట్ల నమ్మకం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఫస్ట్ ఇయర్ ఇన్‌ఛార్జ్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాధిపతి, అలాగే అన్ని విభాగాల హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్, ఫ్యాకల్టీ సభ్యులు హాజరయ్యారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థుల తల్లిదండ్రులు, కొత్తగా అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి శ్రీ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్‌రెడ్డి, కుమార్, జాన్సన్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు,ఒంగోలు, ఆగస్టు 18)

రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో భాగంగా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సహచర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.



# అధిక వర్షాల నుంచి పంటలను రక్షించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 18)

మార్కాపురం మండలం వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయ్ నికరంపల్లి, వేములకోట గ్రామములలో క్షేత్ర సందర్శన చేశారు. రెండు రోజుల నుంచి ఎడతెరపిలేని వర్షాలు పడుతున్న కారణంగా కంది, పత్తి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి రైతులకు వివరించారు. కంది పైరు పెరుగుదల దశలో నుండి కాయ ఏర్పడే దశలో ఉన్నది, కావున పొలంలో నీరు నిల్వ ఉన్నట్లయితే నీరు తీసివేసి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు కార్బన్డిజం మ్యాంగో జబ్బు 2.5 గ్రామ్స్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. నీరు అధికంగా నిల్వ ఉన్నట్లయితే ఫైటోత్తర ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నది దీని నివారణకు 3 గ్రాముల కాపరాక్సీ క్లోరైడ్ లీటర్ నీటిలో కలిపి నాజిల్ తీసివేసి మొక్కల మొదల్ల చుట్టూ పోసినట్లయితే ఈ తెగులు పొలంలో విస్తరించకుండా ఆగిపోతుంది. పత్తి పొలంలో నీరు నిల్వ ఉన్నట్లయితే బయటకు పోయే విధంగా చిన్న చిన్న కాలువలు చేయాలి లేదంటే పత్తి మొక్కలు ఊరకెత్తి చనిపోతాయి. అధిక తేమ వలన మొక్కలు భూమి నుంచి పోషకాలను గ్రహించలేవు, ఈ పరిస్థితిలో మొక్కలు ఎర్రబెట్టడం, వదలడం, గిడసవారడం, ఎండిపోవడం జరుగుతుంది నివారణకు 10 గ్రాముల పొటాషియం నైట్రేట్, 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ ఒక లీటర్ నీటిలో కలిపి 5-7 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి ఇలా చేసిన యెడల మొక్క త్వరగా కోలుకుంటుంది. పత్తి పొలంలో పూతకాయ రాలిపోకుండా నివారణకి ప్లాను ఫిక్స్ 2మాల్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి డబ్బులు పడని వారు మీ పరిధిలోని రైతు సేవ కేంద్రానికి వెళ్లి సమస్య తెలుసుకొని ఇనాక్టివ్ అయితే సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఆక్టివ్ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. పిఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్ మొత్తం 25 మంది ఉన్నారు. వీరు ఎన్‌పీసీఐ లాగిన్‌లో ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా సూచించారు.

## సూర్య శ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల జంటలకు ఘనంగా వివాహం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షహనాజ్- సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవనం నందు ఈరోజు మధుసూదన్ రావు లక్ష్మీ దంపతులు. రాజశేఖర్ ప్రీతి దంపతులు కు ఘనంగా వివాహం జరిగింది. ఈ సందర్భంగా సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని ఈ జంటలకు పెద్దలుగా మేము ఉండి మా ట్రస్ట్ తరఫున మానవత్వంతో పెళ్లిళ్లు జరిపించాము గతంలో దివ్యాంగుల జంటలకు వివాహాలు జరిపామని తెలిపారు. ట్రస్టు సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ ఈ జంటలకు అన్ని తామై వారి సంప్రదాయ హిందూ క్రిస్టియన్ పద్ధతులో వివాహాలు తెరిపించామని తెలిపారు వారికి కుటుంబ అవసరాలు కావలసిన సామాగ్రి మేము సమకూరుస్తామని అన్నారు తెలుగు రాష్ట్రాల్లో దివ్యాంగులు ఇతర పేదలు ఎవరైనా ఏ ఆధారం లేని తల్లిదండ్రులు లేని వారు వివాహం చేసుకొనుటకు ముందుకు వస్తే దాతల సహకారంతో వారికి వివాహాలు చేస్తామని తెలిపారు.లి మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని ఈ జంటలకు నిశ్చితార్థం తో పాటు మిగతా వారికి ఏ విధంగా వివాహం చేస్తారో వారి సాంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు. ఈ వివాహానికి వచ్చిన పెద్దలు బంధుమిత్రులు వధూవరులను ఆశీర్వదించారు అందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండవ సుబ్బారావు కొల్లా మధు. కొమ్మి రమణయ్య. షేక్ మహబూబ్. మేడిశెట్టి సుబ్బారావు చిక్కాల కిరణ్ కుమార్ జనసేవశ్రీనివాసరావు గొల్లపూడి రవి. వడ్డేంపూడి సుజాత, కోసూరి శ్రీదేవి, చిలుకూరి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ మరియదాసుకు ఘన సన్మానం




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 18)

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాచర్ల మండలం ఉత్తమ హౌసింగ్ ఏ ఈగా అవార్డు అందుకున్న సాతులూరి మరియాదాస్ ను వేముల దుర్గ ప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు. సోమవారం స్థానిక హౌసింగ్ ఏఈ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మరియదాసును దుశ్యాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ బాలాజీ నాయక్ ఏఈ మరియదాసును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏఈ మరియదాసు మాట్లాడుతూ డిఈ బాలాజీ నాయక్ మరియు హౌసింగ్ సిబ్బంది కృషి ప్రోత్సహం వల్లనే తనకు. ఈ అవార్డు సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు కిన్నెర తేజ, ఎం మహేంద్ర కుమార్, ఎలీసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కార్మికులను అవమానించే విధంగా**
**అసభ్యకరమైన మాటలు వాడుతూ కార్మికుల అవమానిస్తున్నారు**
**ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్,**
**సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

మున్సిపల్ కార్మికులపై మున్సిపల్ అధికారులు... స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారం చేయాలని.. ఇవిద రూపాల్లో కొన్ని రోజులుగా.ఆందోళన చేస్తున్న. సమస్యలు పరిష్కారం చేయకుండా.. గొడ్డు మోసం తినే వాళ్ళతో మేము మాట్లాడలేం... మీరు చెత్త మాటలు.. అని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కార్మికుల అవమానించే విధంగా అసభ్యకరమైన మాటలు వాడుతూ కార్మికుల అవమానిస్తున్నారు ఈ చర్యలకు నిరసనగా... ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్... సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్... మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి... కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యాన్ని పరిసరాలను శుభ్రం చేసే కార్మికులు సమస్యల పరిష్కారం చేయకుండా మున్సిపల్ అధికారులు.. చిన్న చిన్న నెపంతో రాజకీయ ముద్ర వేసి మిమ్మల్ని పని నుండి తొలగిస్తున్నాము మీరు ఆగిపోండి మేము వేరే వాళ్ళని విధుల్లోకి తీసుకుంటాము అని మున్సిపల్ అధికారులు మాట్లాడుతున్నారు.. వార్డులు డివిజన్లో మార్పు చేస్తున్నారు మున్సిపల్ కమిషనర్ గారు చుట్టూ వినతి పత్రాలు ఇచ్చిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.. కార్మికులు వేతనం కోల్పోయి... మానసిక ఒత్తిళ్లకు గురై... హాస్పటల్ పాలవుతున్నారు వెంటనే మున్సిపల్..అధికారులు కార్మికులపై ఒత్తిళ్లు ఆపాలన్నారు. గత సంవత్సరము నుండి... మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని... ప్రజా ప్రతినిధులకు... మున్సిపల్ అధికారులకు... వినతి పత్రాలు ఇచ్చాము... ఒంగోలు నగరంలో 25 మంది కార్మికులు చనిపోయారు... మీకు 60 సంవత్సరాల నుండి అని కార్మికులు బలవంతంగా ఆపారు... మేస్త్రి వ్యవస్థ రద్దు చేస్తున్నానని... 106 మంది మేస్తులను విధుల నుండి... తొలగించారు... మలినమైన పని చేసే మున్సిపల్ కార్మికులకు.. సేఫ్టీ మెటీరియల్... మాస్కులు బ్లౌజులు బూట్లు... బట్టలు... రైన్ కోట్స్.. ఇవ్వటం లేదు పనిముట్లు సక్రంగా ఇవ్వటం లేదు... 2014లో మైక్రో ప్యాకేజీల అమలు చేసి... ప్రతి 250 కుటుంబాలకు... ఇద్దరికి కార్మికుల కేటాయించారు... ఇప్పుడు ఒంగోలు నగరం పెరిగిపోయింది. కార్మికుల సంఖ్యను పెంచడం లేదు. ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు.. గత ఎనిమిది సంవత్సరాల నుంచి పని చేస్తున్న కోవిడ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ఆప్కాస్ లోకి తీసుకోకుండా.. కార్మికులకు ప్రమాదాలకు గురైన.. యాక్సిడెంట్ అయిన కార్మికులను పట్టించుకోవటం లేదు... ఇక అనేక సమస్యలు... మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన... ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయని పరిస్థితిలో... ఈరోజు నుండి కార్మికులు ఆందోళన బాట పట్టారు. మున్సిపల్ అధికారులు... కార్మికుల.సంబంధించిన సమస్యలను... జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని... సానుకూలంగా పరిష్కారం చేయాలని విన్నవిస్తున్నామన్నారు. పరిష్కారం చేయకపోతే... మరో మార్గం లేదు సమ్మె కెలటానికి.. కార్మికులందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమ్మెకు పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులు వహించాలి వారు అన్నారు ధర్నా అనంతరం.. మున్సిపల్ మేయర్... గంగాడ సుజాతకి. వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహం, టీ విజయమ్మ,రాగే రాములు, లక్ష్మీకాంతం, కోటేశ్వరి,కే.మోహన్ రావు, బి కోటేశ్వరరావు,కే. వంశీ,దివ్య, అనిత, కే. పద్మ, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు




# ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ మంజూరు

**జిల్లాకు రూ.6 కోట్లు విడుదల**
**జిల్లా కలెక్టర్ వెంటనే బాధితుల అకౌంట్లో జమ చేయాలి**
**దళిత నేత నీలం**




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 18)

చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ రిలీఫ్ ఫండ్ ను దళిత నాయకుల డిమాండ్ మేరకు 28 కోట్ల 30 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అందులో అత్యధికంగా ఆరు కోట్ల రూపాయలు ప్రకాశం జిల్లాకు మంజూరైనవి ఆ నిధులను జిల్లా కలెక్టర్ వెంటనే బాధితుల అకౌంట్లో జమ జమ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు సోమవారం మార్కాపురం ప్రెస్ క్లబ్ లో విలేకరులతో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అప్పటికప్పుడు రిలీఫ్ ఇచ్చి ఆదుకోవలసిన ప్రభుత్వాలు బాధితుల సహనాన్ని పరీక్షిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీలు హత్యకు గురైన ఘటనలలో ప్రత్యేక పరిస్థితులలో 10 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నిర్ణయం తీసుకున్న అమలు కావడం లేదన్నారు. గతంలో ఆయా జిల్లాలలో ట్రెజరీల ద్వారా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ బిల్లులు మంజూరు అయ్యేవి గతంలో బ్యాంకు చెక్కులు ఇచ్చేవారు. కానీ ఈ విధానాన్ని స్వస్తి పలికి పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా అమరావతి కేంద్రంగా ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లులు కూడా ఇవ్వాలని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చట్ట ప్రకారం ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ 51% కేంద్ర ప్రభుత్వం 49% రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా 100% నిధులు మంజూరు చేయాలి కానీ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ వచ్చినా కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఎస్సీ ఎస్టీ బాధితులకు ఇవ్వకుండా శాతం కూడా ఇవ్వకుండా దారిమల్లించి ప్రభుత్వ పథకాలైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లాంటి పథకాలకు వాడుకుంటుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల హత్య జరిగితే తక్షణ సహాయంగా జిల్లా కలెక్టర్ ఒ క్క రూపాయి కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో తాము అనేకసార్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని కలిసి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశామన్నారు. అలాగే సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణి ని కలిసి కూడా రిలీఫ్ ఫండ్స్ పై ఫిర్యాదు చేశామన్నారు. ఎట్టకేలకు సుమారు ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ 90 కోట్లు మంజూరు కావలసి ఉండగా 28 కోట్ల 30 లక్షల రూపాయలు రిలీఫ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దళిత నాయకుల డిమాండ్ మేరకు మంజూరు చేయించారు. ఈ 28 కోట్ల 30 లక్షల రూపాయలు రాష్ట్రంలోని 26 జిల్లాలకు మంజూరు చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు డైరెక్ట్ గా బాధితుల అకౌంట్లో ఈ రిలీఫ్ ఫండ్ ను జమచేయాలి రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు అయిన ఈ రిలీఫ్ ఫండ్స్ లో అత్యధికం ప్రకాశం జిల్లాకు ఆరు కోట్ల రూపాయలు రెండవ స్థానంలో బాపట్ల జిల్లాకు రెండు కోట్ల 62లక్షల 60 వేలు మూడవ స్థానంలో గుంటూరు జిల్లా 2 కోట్ల 19 లక్షల 53 వేల 750 రూపాయలు మంజూరు అయినవి కనిష్టంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు 7 లక్షల 80 వేలు తరువాత స్థానంలో అన్నమయ్య జిల్లాకు 25 లక్షల 57 వేలు మంజూరు అయ్యాయి. వీలైనంత త్వరగా ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేయించాలని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాని రవి, మాలపోలు శాంత కుమార్, పిల్లి సుబ్బారావు, రెడ్డి పోగు తిమోతి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

## రాష్ట్ర వైయస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్ డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 18)**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోకి విద్యార్థి సంఘాలు ప్రవేశించొద్దని కూటమి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం బాపట్ల పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్ర వైయస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన పదిహేను నెలల్లోనే విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు బహిర్గతం అవుతాయనే భయంతోనే విద్యార్థి సంఘాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి రాకుండా చీకటి ఉత్తర్వులిచ్చిందని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సమావేశాలు నిర్వహించిన నారా చంద్రబాబు నాయుడు నేడు ఇలాంటి ఉత్తర్వులివ్వడం ఏంటని ప్రశ్నించారు. పాఠశాలల్లో విద్యార్థులకిచ్చిన బ్యాగులు నెల రోజుల్లోనే చిరిగిపోయాయి. మధ్యాహ్న భోజనం అత్యంత నాసిరకంగా ఉన్నది. ఆంగ్ల బోధన అటకెక్కింది. సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయుల్ని కుదించి పాఠశాలల్ని రద్దు చేసింది. నాడు నేడు రద్దు చేసి పాఠశాలల్ని నిర్వీర్యం చేసింది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కనీస వసతుల్ని కల్పించలేదు. ఇలాంటి సమస్యలన్నీ విద్యార్థి సంఘాల దృష్టికి వస్తాయనే లోకేష్ ఉత్తర్వులిచ్చారని విమర్శించారు. విద్యార్థుల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసేది విద్యార్థి సంఘాలే అన్నారు. మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ లని రాజకీయ కార్యక్రమాలుగా మార్చింది నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ లే అని తీవ్రంగా వారు దుయ్య బట్టారు. రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో కలుషితాహారం వల్ల విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా కుడా లోకేష్ స్పందించడం లేదన్నారు. గత జగన్ హయాంలో సంక్షేమ కార్యక్రమాల గురించి విద్యార్థి నేతలు విద్యార్థులతో మాట్లాడే స్వేచ్ఛ ఉండేదని గుర్తుచేసారు. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో ఇటువంటి అప్రజాస్వామికమైన ఉత్తర్వులు ఐదేళ్లలో సీఎం గా జగన్ మోహన్‌రెడ్డి ఇవ్వలేదని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రజాస్వామిక హక్కుల్ని లోకేష్ కాలరాస్తున్నారని తెలిపారు.విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదంటూ పాఠశాల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్ల రామయ్య, విద్యార్థి నాయకులు దిలీప్, కట్టా రఘు, కంబాల బన్నీ, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.


# సొసైటీ అధ్యక్షులు, డైరక్టర్‌కు టీడీపీ నేతల సత్కారం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 18)**

మాదారివారిపాలెం సొసైటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవా గోపి, మాదారిపాలెం సోసైటీ డైరెక్టర్ పుట్టా ఏడుకొండలు ను సోమవారం విశ్వనాథపురంలోని సొసైటీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తదుపరి పూలమాలలు, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, ఆవులూరి కోటప్ప నాయుడు, షేక్ కాలేషా, వెంకట్, మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, ముని శ్రీను, ఇతర టిడిపి నాయకులు ఉన్నారు.





# కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 18)**

చినపవని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ఎంపికైన ముల్లపాటి లక్ష్మీనరసింహం చౌదరి, సభ్యులు రావెళ్ల మాలకొండయ్య, కనపర్తి మాలకొండయ్య లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తమపై నమ్మకంతో తమను సొసైటీ చైర్మన్ నియమించేందుకు సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడుస్తూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు చేయడంతో పాటు పి ఎస్ సి ఎస్ లను అభివృద్ధి పథంలో నడిపించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు ఆయకట్టు చైర్మన్ ఏలూరు వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మోతుకూరి పర్వతాలు, మేదరమిట్లపాలెం గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి, పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, బుచ్చయ్య చౌదరి, మాధవరపు బ్రహ్మయ్య, కంకణాల సుబ్బులు నాయుడు, గొర్రెపాటి శీను, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు హల్చల్ జహీర్



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, ఆగస్టు 18)**



విజయవాడలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన జనసేన రాష్ట్ర నాయకులు, భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా పొదిలి జనసేన నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున అర్జున్ యాదవ్, మదర్ వలి తదితరులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొదిలి జనసేన నాయకులు హల్చల్ జహీర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ పంచకర్ల సందీప్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని, ప్రజా సమస్యలు ఇంకా పరిష్కరించాలని ప్రత్యేకంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చేయాలి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## పోలీస్ గ్రీవెన్స్‌కు 64 ఫిర్యాదులు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)**

ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ గారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ గారు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. పోలీసు శాఖ ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని, ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, ఎక్కవగా భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణకుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖా మంత్రి జెపి నడ్డాని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి నారా లోకేష్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ,సహచర పార్లమెంట్ సభ్యులు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ లో యూరియా కొరత తీర్చాలని కేంద్రమంత్రిని లోకేష్ కోరారు.. ఈనెల 21 నాటికి ఆంధ్రప్రదేశ్ కు 29వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

**కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్ సింగ్ పూరితో....**

కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్ సింగ్ పూరిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి నారా లోకేష్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సహచర పార్లమెంట్ సభ్యులు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో బీపీసీఎల్ సంస్థ నిర్మించే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ త్వరితగతిన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సహకారం అందించాల్సిందిగా మంత్రి నారా లోకేష్ కోరారు.

# నిరంతర యజ్ఞంలా కందుకూరు పట్టణ అభివృద్ధి

**సీఎం రిలీఫ్ ఫండ్ విడుదలలో రికార్డ్**
**86 మంది లబ్ధిదారులకు 85.50 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ**
**నాలుగు నెలల్లోనే చెత్త క్లియరెన్స్**
**ప్రధాన పత్రికలో అన్ని పిచ్చిరాతలే**
**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 18)

కందుకూరు పట్టణ అభివృద్ధి నిరంతర యజ్ఞంలా సాగుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు రోడ్ల వెడల్పు, డివైడర్ ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అంబేద్కర్ విగ్రహం నుంచి వాసవి నగర్ వరకు డబుల్ రోడ్డు, డివైడర్ నిర్మాణం, సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం మూడు రోజుల్లో భూమి పూజ చేయబోతున్నాము. ఏళ్ల క్రితం ఎప్పుడో నిర్మించిన సైడ్ కాలువల స్థానంలో కాంక్రీట్ కాలవలు నిర్మించేందుకు 2 కోట్ల రూపాయల నుడా నిధులు ఖర్చు తెలిపారు. కందుకూరు తెలుగుదేశం కార్యాలయంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. కందుకూరు పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో పక్క ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతూ, నిధుల సమీకరణకు ప్రయత్నిస్తున్నాం. ప్రజలు మా మీద పెట్టుకున్న ఆశలన్నీ నెరవేర్చటానికి కృషి చేస్తున్నాం. కందుకూరు పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తయారు చేయడమే నా లక్ష్యం. అధికార కూటమి ప్రభుత్వంపై ప్రధాన మీడియా పిచ్చి రాతలు రాస్తోంది. వాస్తవంగా ఇక్కడ జరుగుతున్నది ఒకటైతే, ఆ ప్రధాన పత్రికలో మరో విధంగా రాస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద కందుకూరు నియోజకవర్గంలో 31, 850 మంది లబ్ధిదారులు ఉంటే, వారిలో 31 వేల మంది ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. గత వైసిపి ప్రభుత్వంలో 30% మందికి ఈ నిధులు జమ కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని సంక్షేమ పథకాలలో 99 శాతం మంది అర్హులకు నిధులు జమ చేయడం జరిగింది. గడచిన ఐదేళ్లలో కందుకూరు పట్టణ అభివృద్ధికి ఒక పైసా కూడా నిధులు మంజూరు చేయలేదు. పట్టణ అభివృద్ధి కోసం 20 కోట్లు ఇస్తామని, రామాయపట్నం పోర్టు శంకుస్థాపనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. తరువాత ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరు వచ్చినప్పుడు, 50 కోట్లు కందుకూరు పట్టణ అభివృద్ధికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 7 కోట్ల రూపాయలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయి. మరో 5 కోట్లతో ప్రతిపాదనలు పంపగా, ఆ నిధులు కూడా త్వరలో మంజూరు కాబోతున్నాయి. గెలిచిన తొలి ఏడాదిలోనే సుమారు 10 కోట్ల రూపాయలపైగా అభివృద్ధి పనులు చేశామంటే, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. కానీ ఇవన్నీ దాచిపెట్టి సాక్షి పత్రికలో అబద్ధాలు రాస్తున్నారు. ఇకనైనా సదరు ప్రధాన మీడియా తన విధానాన్ని మార్చుకోవాలి. జరుగుతున్న వాస్తవాలను ప్రచురించాలి. ప్రజలను మోసం చేసేలా అవాస్తవాలు రాయొద్దు. గత ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి చేసిన దారుణాల వల్లే వైసిపి 11 సీట్లకు పరిమితమైంది. తాజాగా పులివెందులలో కూడా డిపాజిట్లు దక్కలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 500 మంది లబ్ధిదారులకు ఉదారంగా నిధులు విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి సంవత్సరంలోనే ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం ఒక రికార్డు. తాజాగా 86 మంది లబ్ధిదారులకు 85.5 లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. వలేటివారిపాలెం మండలం కలవల్ల గ్రామానికి చెందిన అబ్బూరి పుల్లయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయాడు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యధికంగా 10.5 లక్షల రూపాయలు విడుదలయ్యాయి. పేదల పట్ల, వారి ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి గారు ఎంత శ్రద్ధ చూపిస్తున్నారనేదానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు. గుడ్లూరు మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు 14.40 లక్ష రూపాయలు, కందుకూరు మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు 12.39 లక్ష రూపాయలు, కందుకూరు పట్టణానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు 17.54 లక్ష రూపాయలు లింగసముద్రం మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు 7.28 లక్ష రూపాయలు ఉలవపాడు మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు 6.75 లక్షల రూపాయలు మరియు వలేటివారిపాలెం మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు 16.35 లక్షల రూపాయలను నియోజకవర్గం లోని 4 లబ్ధిదారులకు లెటర్ ఆఫ్ క్రెడిట్ 10.25 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఇంత పెద్ద మొత్తంలో పేదల ఆరోగ్యం కొరకు నిధులు విడుదల చేస్తున్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరు ఎమ్మెల్యే, యువ నాయకులు ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కందుకూరు పట్టణంలో ఇళ్ల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దాదాపు లక్ష టన్నుల చెత్త ఇక్కడ పేరుకుపోయి ఉంది. ప్రభుత్వ సహకారంతో ఇప్పుడు ఆ చెత్తను రీసైక్లింగ్ చేసే ప్రక్రియను మొదలుపెట్టాం. నాలుగు నెలల లోపే ఇక్కడ చెత్తనంతా రీసైక్లింగ్ చేసి, డంపింగ్ యార్డ్ స్థలాన్ని అందంగా మారుస్తాం. పట్టణ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు బుసారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకుల అరెస్ట్





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 18)

కరేడు భూసేకరణకు వ్యతిరేకంగా సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం చలో కరేడు ప్రోగ్రామ్ నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి అనుమతి లేదంటూ భారీగా పోలీసులు మోహరించి 70 మంది సిపిఎం నాయకులను అరెస్టు చేసి వలే టివారిపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. సాయంత్రం వారిని విడుదల చేయగా వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్ నుండి భారీ ర్యాలీగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్ కే మాబు, మరో 70 మంది స్టేషన్‌కు రావడం జరిగింది.

# భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 18)

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఒంగోలు నగరపాలక సంస్థ నందు ప్రమాద తీవ్రతను తగ్గించు నిమిత్తం తగు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థకు చెందిన ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బందితో నగరం నందలి ప్రధాన డ్రైనేజి మరియు మురికినీటి కాలువలను యుద్ధప్రాతిపదికన పరిశీలించారు. వాన నీరు ఎటువంటి అవరోధము లేకుండా పోతురాజు కాలువ, నల్ల కాలువ నందు కలుపుటకు గాను తగు చర్యలు చేపట్టుట జరుగుచున్నది. అంతేగాక నగరం నందు భారీ వర్షాల సందర్భంగా ఏవైనా అవాంతరాలు తలెత్తిన యెడల వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ ఆయా సచివాలయాల పరిధిలోని అందరు సిబ్బందికి తెలియజేయుటతో పాటు నగరపాలక సంస్థ నందు ఫోన్ నెంబర్ 08592-227766ను ఏర్పాటు చేసారు. 24×7 పద్ధతిపై సిబ్బందిని నియమించి ప్రజల నుండి రాబడు సమస్యలు, సూచనలను స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించుటకు తగు ఏర్పాట్లు చేశారు. కావున ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని అందరు ప్రజలకు తెలియజేయునది ఏమనగా భారీ వర్షాల సందర్భముగా ఏదైనా అవాంతరాలు తలెత్తిన యెడల నగరపాలక సంస్థ కార్యాలయములోని ఫోన్ నెంబర్ 08592-227766నకు ఫోన్ కాల్ ద్వారా గాని లేదా ఆయా సచివాలయాల పరిధిలోని వార్డు సెక్రటరీలు యొక్క దృష్టికి తమ యొక్క సమస్యను తెలియజేయుచూ తగు రీతిన పరిష్కారం పొందాలని మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు.

# బలవంతపు భూసేకరణను తక్షణమే ఆపాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 18)

బలవంతపు భూసేకరణ ను తక్షణమే ఆపాలని, 30 యాక్షన్ ఎత్తివేసి కరేడులో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలని సోమవారం చలో కరేడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అరెస్టు చేసి కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌కు తరలించిన వారిలో సిపిఎం నేతలు జీవీబీ కుమార్, నెల్లూరు జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు జే వెంకమ్మ రాజు, సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు కే పెంచల నరసయ్య, కొండ ప్రసాద్, శేషయ్య, సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ సభ్యులు ఉబ్బా ఆదిలక్ష్మి, బడుగు వెంకటేశ్వర్లు, యు వెంకటేశ్వర్లు, శంకర్ మాస్టర్, ఎస్ కే షాహినా, సిపిఎం కందుకూరు పట్టణ నాయకురాలు ఎస్ కే మున్వర్ సుల్తానా, ప్రజా సంఘాల నాయకులు బత్తుల కృష్ణయ్య, ఎస్ కే ముంతాజ్, ఏపీ వ్యవసాయ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి మాల్యాద్రితో కలిపి 26 మంది ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com